# తొందరపడొద్దు.. చర్చలకు రండి

- ఆర్టీసీ సమ్మెపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు
- విలీనం, యూనియన్ల అంశంపై కమిటీ వేసిన ప్రభుత్వం
- తొందరపడి సమ్మెకు వెళ్లొద్దని కార్మికులకు విజ్ఞప్తి
- మిగతా డిమాండ్లు పరిష్కరించేందుకు తాము సిద్ధం
- లేబర్ కమిషనర్ తో నేడు ఆర్టీసీ జేఏసీ చర్చలు
- డిమాండ్లు నెరవేరకపోతే 20 నుంచి సమ్మె: కార్మికులు



03

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
మంగళవారం 14 ఏప్రిల్ 2026



# మహిళలంటే బీజేపీకి చిన్నచూపు




- 15మంది బీజేపీ అధ్యక్షులు మారినా.. మహిళలకు చోటేది
- ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బీజేపీ
- కాంగ్రెస్‌లో ఇందిర, సోనియా అధ్యక్షులుగా పనిచేశారు
- బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చురకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటివరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా ఒక్క మహిళ నియామకంజరగలేదని రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలుదక్షణాది రాష్ట్రాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం.. అన్నారు. మా ఎంపీలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా

మిగతా 2 లో



### వికసిత భారత్ లక్ష్య సాధనలో
# మినరల్స్ కూడా కీలకమే

- మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2



### వచ్చే విద్యాసంవత్సరానికి
# డిగ్రీ ప్రవేశాలు

- 15 నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ
- తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026–27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది.

వివరాలు 2 లో





# మరోమారు ఎదురు కాల్పులు

### మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి
### కొనసాగుతున్న కూంబింగ్

ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి.

2




# మరోమారు ఎదురు కాల్పులు

## మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి

## అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

**రాయ్‌పూర్, ఏప్రిల్ 13:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలువురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.



# మహిళలంటే బీజేపీకి చిన్నచూపు

మొదటి పేజీ తరువాయి

పోరాడుతారన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్‌లో బిల్లును ఎలా ఆమోది స్తారో చూస్తాం.. 60యేళ్లలోమహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వ లేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహి ళలను చూస్తున్నారు..స్వాతంత్య్రం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్‌దే అన్నారు. 50శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతు లుగా నిలబడాల్సి వస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు, 1976 లో 542సీట్లకుపెంచారు.. తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి...తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు, ఏపీకి175శాసన సభ సీట్లు పెరిగాయి.. స్థూల ఉత్పత్తిలోఅత్యధికంగాభాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు. సీట్ల పునర్విజభన పైన అఖిల పక్ష సమావేశంతో పాటు అన్ని సంస్థలతోసంప్రదింపులు చేయాలి.. పార్లమెంటులో పునర్విభజన పైన చర్చించాలి.. నిపుణలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.. అన్ని అసెంబ్లీల్లో చర్చకు పెట్టి పార్లమెంటులో ఆమోదించి నిర్ణయం తీసుకోవాలి.. 2028 మార్చి వరకు ఈ పక్రియను పూర్తి చేయోచ్చు...హడావుడి గా చేసి దేశంలో దక్షణ, ఉత్తరాది మధ్యగ్యాప్ పెంచొద్దని సిఎం రేవంత్ డిమాండ్ చేశారు.







# వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

## 15 నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ

## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే

## మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 13:** ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ / స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌ప÷-లోరేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుమతుల పక్రియను సరళీకరించడం, 24 మినరల్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం, త్వరగా ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. స్క్రాప్ నుంచి మినరల్స్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విదేశాల్లో మైనింగ్ ప్రయత్నాలు చేపట్టామని తెలిపారు. రక్షణ రంగం, ఎలక్ట్రిక్ వెహికల్స్, గ్రీన్ ఎనర్జీకి క్రిటికల్ మినరల్స్ కీలకమని.. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# తొందరపడొద్దు.. చర్చలకు రండి

- విలీనం, యూనియన్ల అంశంపై కమిటీ వేసిన ప్రభుత్వం
- ఆర్టీసీ సమ్మెపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కార్మికులు కోరుతున్న రెండు ప్రధాన అంశాలపై ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని వేసిందని తెలిపారు. ఆ కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ముఖ్యంగా ఆర్టీసీ విలీనం, యూనియన్ల అంశంపై కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు.

### తొందరపడొద్దు.. చర్చలకు రండి

మిగతా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని, ఎవరూ తొందరపడొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంతో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

### జేఏసీ కీలక నిర్ణయం

మరోవైపు సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు లేబర్ కమిషనర్ తో చర్చలు జరపాలని నిర్ణయించారు. దీనికోసం లేబర్ కమిషనర్ కార్యాలయానికి భారీగా చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. ఈ చర్చల అనంతరం సమ్మె తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే ఈ నెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని కార్మికులు భావిస్తున్నారు. మార్చి 13నే యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.



## శ్రీపాదరావుకు సీఎం నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని ఈ సందర్భంగా సీఎం నివాళి అర్పించారు. సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అన్ని పదవులకు వన్నె తెచ్చిన నేత అని ఆయన కొనియాడారు. శాసనసభ ఔన్నత్యాన్ని పెంపొందిస్తు హుందాగా ఆయన సభను నడిపిన తీరు శ్లాఘనీయమని ముఖ్యమంత్రి అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్ ఏ సంజయ్ పాల్గొన్నారు.

# ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

### ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు
### ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్


హైదరాబాద్,ఏప్రిల్13(ఆర్ఎన్ఎ): నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో



పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

### బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రరావు




**నిర్మల్, ఏప్రిల్ 13:** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

### ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే
### డీలిమిటేషన్‌తో ఎవ్వరికీ అన్యాయం జరగదు
### బీజేపీ ఎంపీ డీకే అరుణ

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలే చెబుతున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలిమిటేషన్‌పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విమర్శలు చేయడం సరికాదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్లు, పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళల



ప్రాతినిధ్యం పెంచడానికి సాయపడుతుందని డీకే అరుణ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్ష పార్టీలకు ఆమె సూచించారు. ఈ రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని, దీనికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతును అవసరమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇలాంటి చట్టాలు మహిళలకు చాలా మేలు చేస్తాయని ఎంపీ తెలిపారు. రిజర్వేషన్లతో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని డీకే అరుణ అన్నారు. అలానే డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని, ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నాని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్‌కే వదిలేస్తున్నాని కిషన్‌రెడ్డి అన్నారు.

# కోతుల కోసం విషం.. బలైపోయిన చిన్నారి!

**బాలామృతంలో కలిపి పెట్టిన విషపు గుళికలు**

**ఆడుకుంటూ వెళ్లి తిన్న నాలుగేండ్ల హర్షిత్**

**చికిత్స పొందుతూ ఎంజీఎం ఆస్పత్రిలో మృతి**

**ములుగు జిల్లా గోవిందరావుపేటలో విషాదం**

**ములుగు, ఏప్రిల్ 13 (మనసులో మాట):** ములుగు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కోతుల బెడద తప్పించుకోవడానికి పంచాయతీ సిబ్బంది పెట్టిన విషపు గుళికలు తిని ఓ నాలుగేండ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. గోవిందరావుపేట మండల కేంద్రంలో ఈ ఘోరం జరిగింది. గ్రామంలో కోతుల సంచారం ఎక్కువగా ఉండడంతో వాటిని చంపేందుకు పంచాయతీ సిబ్బంది అంగన్ వాడీ కేంద్రం సమీపంలోని నర్సరీ ప్రాంతంలో విషపు గుళికలు పెట్టారు. చిన్నారులకు ఇచ్చే బాలామృతంలో ఈ విషాన్ని కలిపి ఉంచారు. ఎస్టీఆర్ నగర్ కు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు శ్రవణ్ కుమారుడు హర్షిత్ నందన్ (4) ఆదివారం సాయంత్రం స్నేహితులతో ఆడుకుంటూ అక్కడికి వెళ్లాడు. అక్కడ ఉన్న బాలామృతాన్ని తిన్న బాలుడు కొద్దిసేపటికే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. బాలుడి పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున హర్షిత్ కన్నుమూశాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు ఆడుకునే చోట ఇలా విషపు గుళికలు పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నాంపల్లిలో అగ్నిప్రమాదం.. 23 మంది సేఫ్!

**రెడ్ హిల్స్ లోని భవనంలో మంటలు**

**సకాలంలో ఆర్పడంతో తప్పిన ప్రాణ నష్టం**

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** నగరంలోని నాంపల్లి రెడ్ హిల్స్ ప్రాంతంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక మూడు అంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. భవనం మూడో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కావడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలో మొత్తం 23 మంది నివాసితులు ఉన్నారు. మంటలు వేగంగా వ్యాపిస్తున్న తరుణంలో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, భవనంలో చిక్కుకున్న 23 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంటలు భవనంలోని ఇతర అంతస్తులకు వ్యాపించే అవకాశం ఉన్నప్పటికీ, అగ్నిమాపక శాఖ సిబ్బంది త్వరితగతిన స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. తీవ్ర శ్రమకోర్చి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. భవనం నుంచి పొగలు భారీగా రావడంతో చుట్టుపక్కల వారు కంగారు పడ్డారు. అగ్నిమాపక అధికారులతో పాటు స్థానిక పోలీసులు కూడా అక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. మంటలు పూర్తిగా అదుపులోకి రావడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.



# వివేకా కేసులో ట్విస్ట్.. నయా పిటిషన్

- తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సునీతారెడ్డి
- సీబీఐ దర్యాప్తుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిటిషన్



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును కొనసాగించేలా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కు ఆదేశాలు ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వివేకా కుమార్తె సునీతా రెడ్డి ఈ పిటిషన్ వేశారు. ఈ కేసులో కొన్ని కోణాలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయలేదని, పలు అనుమానాలకు సమాధానాలు రాలేదని ఆమె తన పిటిషన్ లో పేర్కొన్నారు. అందువల్ల మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని హైకోర్టును కోరారు.

ఈ కేసు ఇప్పటికే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తులో ఉంది. గతంలో సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కొన్ని వ్యక్తుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటా సహా పలు సాంకేతిక ఆధారాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. తదుపరి దర్యాప్తులో కొందరి పాత్ర లేదని పేర్కొంటూ సీబీఐ కోర్టుకు చార్జ్ షీట్ కూడా దాఖలు చేసింది. అయితే ఈ దర్యాప్తుపై పిటిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

సునీతా రెడ్డి తన పిటిషన్ లో పలు కీలక విషయాలను పేర్కొన్నారు. పలు సందేహాలకు సీబీఐ దర్యాప్తులో సమాధానం రాలేదని తెలిపారు. కొన్ని కోణాల్లో విచారణ పూర్తిగా జరగలేదని అన్నారు. ఈ కేసులోని కొన్ని అనుమానాస్పద అంశాలను విస్మరించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అందువల్ల సీబీఐ కోర్టు ఉత్తర్వులను రద్దు చేసి, ఇంకా స్పష్టత లేని అంశాలపై మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించాలని ఆమె హైకోర్టును అభ్యర్థించారు. ప్రస్తుతం ఈ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోంది.

# రోకలిబండతో బాది.. నగలతో పరార్!

**ఒంటరిగా ఉన్న సమయం చూసి దొంగల బీభత్సం**

**వృద్ధురాలి తలపై తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**

**బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు**

**కామారెడ్డి జిల్లా భిక్నూర్ లో కలకలం**



**కామారెడ్డి, ఏప్రిల్ 13 (మనసులో మాట):** కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో దారుణం జరిగింది. ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు ఒక వృద్ధురాలిపై రోకలిబండతో దాడి చేశారు. ఆమె దగ్గరున్న బంగారు ఆభరణాలను దోచుకుని పారిపోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్నూర్ లో నివసిస్తున్న ఒక వృద్ధురాలు తన ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దుండగులు లోపలికి ప్రవేశించారు. ఆమెపై అకస్మాత్తుగా రోకలిబండతో దాడికి తెగబడ్డారు. ఈ క్రమంలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు గట్టిగా అరవడంతో స్థానికులు స్పందించారు. అయితే అంతలోపే దొంగలు ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలను బలవంతంగా లాక్కుని అక్కడి నుంచి పరారయ్యారు. దోచుకెళ్లిన సొత్తు విలువ ఎంత అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. వృద్ధురాలి తల నుంచి రక్తం ఎక్కువగా రావడంతో స్థానికులు వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆమె ఆరోగ్యాన్ని వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది. నిందితులు ముందుగానే పథకం వేసి, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఈ దాడికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. బంగారు ఆభరణాల సమాచారం ముందే తెలిసి ఉంటుందని అనుమానిస్తున్నారు.

### పోలీసుల దర్యాప్తు

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి, అనుమానితులను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. స్థానికుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు. ఈ దారుణానికి ఒడిగట్టిన దోషులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో భిక్నూర్ ప్రాంత ప్రజలు జంకుతున్నారు.

# తట్టేపల్లి వద్ద ఘోర ప్రమాదం.. ముగ్గురు మృతి

**స్కూటీని ఢీకొట్టిన లారీ**

**ఘటనా స్థలంలోనే దంపతులతో పాటు చిన్నారి దుర్మరణం**

**పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన లారీ డ్రైవర్**

**వికారాబాద్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పెద్దేముల్ మండలం తట్టేపల్లి శివారులో ఒక స్కూటీని లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలతో పాటు ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. మృతులు తాండూరు నుంచి జహీరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తర్వాత పారిపోయిన లారీ డ్రైవర్.. పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు.

### అక్కడికక్కడే ముగ్గురు మృతి

పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా రుక్మాపూర్ గ్రామానికి చెందిన పావని (35), ఆమె భర్త కవిరాజ్ (40) జహీరాబాద్ లో నివసిస్తున్నారు. వీరు ఆదివారం సాయంత్రం జహీరాబాద్ నుంచి తమ స్వగ్రామమైన రుక్మాపూర్ కు వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా తట్టేపల్లి గ్రామ శివారులో లారీ వీరి స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు పావని, కవిరాజ్, కీర్తన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు ఉన్న బాలుడు కార్తీక్ స్వల్ప గాయాలతో తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.


### డ్రైవర్ లొంగుబాటు

ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ మహమ్మద్ షరీఫ్ వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. గాయపడ్డ బాలుడు కార్తీక్ ను చికిత్స నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మరణించడంతో రుక్మాపూర్ లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



# కేసీఆర్‌కు మంత్రి లీగల్ నోటీసులు

- మొబైల్ ఫోన్ల కొనుగోళ్లపై అసత్య ప్రచారాలు



**హైదరాబాద్, ఏప్రిల్13:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా చేస్తున్న తప్పుడు ఆరోపణలకు కేసీఆర్ బాధ్యత వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. సోమవారం 13న రిజిస్టర్ పోస్టు ద్వారా కేసీఆర్ కు లీగల్ నోటీసులు పంపించారు సీతక్క. సీతక్క తరుపు అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ రిజిస్టర్ పోస్టు ద్వారా కేసీఆర్ కు లీగల్ నోటీస్ పంపించారు. అంగన్వాడి మొబైల్ ఫోన్ల కొనుగోలు విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టకు భంగం వాటిల్లేలా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతోందని.. అందుకు కేసీర్ బాద్యత వహించాలనంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు పక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని తెలిపారు. టెండర్ ఇవాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని నోటీసులో స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ 44 కోట్ల రూపాయలే ఉన్నప్పటికీ, అందులో రూ. 30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం అసంబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధారాలు లేని ఆరోపణగా పేర్కొన్నారు. ఖా పార్టీ అఫీషియల్ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని నోటీసులో పేర్కొన్నారు మంత్రి సీతక్క. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో పేర్కొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు

**1.50 కోట్ల డొమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం**

**గత నెల రోజుల్లో 2,089 కేసులు నమోదు.**

**పౌరసరఫరాల శాఖ నిరంతర నిఘా**

**హైదరాబాద్,ఏప్రిల్13 :** గ్యాస్ సరఫరాలో గృహ వినియోగదారులకి ఎటువంటి ఇబ్బంది రాకుండా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నిరంతరం మానిటరింగ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్యాస్ సిలిండర్ల ను అక్రమ నిల్వ, పక్కదారి పట్టించే వారిపై అధికారులు నిఘా ఉంచి, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా పక్రియ నిబంధనల ప్రకారం సకాలంలో జరిగేందుకు బుకింగ్స్ / డెలివరీలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఆయా ఏజెన్సీ లతో రోజువారీగా చెక్ చేస్తున్నారు. గత నెల రోజులుగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, మరో 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 1 కోటి 50 లక్షలు ఉన్నది. ఈ సందర్భంగా 2,089 కేసులు నమోదు చేశారు. వీరిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వ, తరలింపు, డెలివరీ లో జాప్యంపై రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్:1967 కు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం సూచించింది.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 13:** ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం. ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం. మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ఃల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయ-ఁబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు



# పోచారం గారు ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోండి

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**నిజామాబాద్,ఏప్రిల్13 :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇబ్బందులు ఉన్న విషయం పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసని అన్నారు. కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని స్పష్టం చేశారు. కేటీఆర్ రెండు విషయాలు స్పష్టంగా ఒప్పుకున్నారని.. దోపిడీ దౌర్జన్యం చేశామని అంగీకరించారని మహేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని.. స్వాగతిస్తామని తెలిపారు. అయితే పాదయాత్రలో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. సింగరేణిలో విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ అవినీతి చెరిపేస్తే చెదిరేది కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చినా తమకు ఇబ్బంది లేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. కవితకు తమకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పార్టీ పెట్టుకున్నా స్వాగతిస్తామన్నారు. వారి కుటుంబ వాటాల పంచాయితీని తమపై అంటగట్టవద్దని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# గంజాయి అమ్ముతున్న టెక్కీ పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్13 :** డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గం ఎంచుకున్నాడో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మరో వ్యక్తితో కలిసి నగరంలో గంజాయి విక్రయాలు మొదలుపెట్టాడు. ఆ ఇద్దరిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నానక్‌రామ్ గూడలో గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమానంద్ మల్లిక్, క్యాబ్ డ్రైవర్ విశాల్‌ను శేర్లింగంపల్లి ఎస్ఓటి, గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాకు చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రేమానంద్ మల్లిక్, డ్రైవర్ విశాల్‌ను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 2.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించారు. కాగా వీరికి గంజాయి అమ్మిన రాఘవేంద్ర, ఆకాశ్ పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహనీయులు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్

- జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్, ఏప్రిల్ 13:** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ గారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు ఆయన నిరంతరాయంగా కృషి చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును తనముందుచూపుతో ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారు భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు. అణగారిన వర్గాల ప్రజల హక్కులకు అంబేద్కర్ గారు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాకారానికి మనమంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ప్రజాప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ అమలు చేయటంతో పాటు రాష్ట్రంలో దళిత, గిరిజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో గతంలో ఎప్పుడూ లేని విధంగా మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు ప్రజాప్రభుత్వంపెంచిందని గుర్తు చేశారు. ÷ాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతుందని అన్నారు. దీంతో అన్ని వర్గాలు, అన్ని మతాల పిల్లలందరూ ఒకే చోట నాణ్యమైన విద్యాబోధనను అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుంట నక్కల చేతుల్లో బీఆర్ఎస్ బందీ

**గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 13 :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చూస్తుంటే పార్టీ గుంట నక్కల చేతుల్లో బందీ అయినట్లు అర్థమవుతుండగా జాగృతి అధ్యక్షురాలు కవితను విమర్శించి కేటీఆర్ ఆయన చేతగాని తనాన్ని బయట పెట్టుకున్నట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు. సోవ-ంవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ కి మనుగడ కష్టం కావడంతోనే కవిత



సాహసోపేత నిర్ణయం తీసుకుందని తెలిపారు. అయితే తప్పులను సరిదిద్దుకుంటామని కేటీఆర్ అంటుండడంతో పార్టీ ఓటమికి తామే బాధ్యులమని ఒప్పుకున్నట్లు అయ్యిందని ఎద్దేవా చేశారు. తండ్రిని ఏడిపించొద్దు అనే వ్యాఖ్యలు చూస్తుంటే ఆయన నాయకత్వ పటిమ, ఆయనలోని బేలతనశీ, చేతగానితనాన్ని బహిర్గతం చేసిందని చెప్పారు. అయితే పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర మనోవేదనలో ఉన్నారని చెప్పడంతో పార్టీ పతనావస్థకు చేరిందనడానికి ఒక స్పష్టమైన నిదర్శనమని అన్నారు. ఈ దారుణమైన పరిస్థితి వస్తుందని కవిత గత ఏడాది కిందటే హెచ్చరిస్తూ కేసీఆర్ చుట్టూ దయ్యాలు చేరినట్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. తమ స్వార్థం కోసం పార్టీని బలిపెడతారని, అవసరమైతే తండ్రీకొడుకులను కూడా బలి తీసుకుంటారని కవిత వివిధ సందర్భాల్లో చెప్పినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కవితకు పెరుగుతున్న ప్రజాదరణ దృష్టిలో పెట్టుకొని 'జైలుకు వెళ్లిన వాళ్లంతా సీఎంలు కాలేరు' అని కేటీఆర్ తన అక్రోశాన్ని వెళ్ళగక్కినట్లు చెప్పారు. తండ్రి కేసీఆర్ ను రాజకీయంగా కాపాడడానికి ఆడబిడ్డ జైలు జీవితం గడిపితే త్యాగమని అనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైఫల్యాల పరంపరతో ఇంటి ఆడబిడ్డ కవితను దూరం చేసుకున్న కేటీఆర్ ఇప్పుడు పార్టీని కూడా చేజార్చుకుంటున్నట్లు విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటులో భాగంగా కవిత 20 ఏళ్లుగా చేసిన ఉద్యమాలు, పోరాటాలు ప్రస్తుతం గుర్తుండకపోగా, కమీషన్ల కోసం పాకులాడే ఫక్తు రాజకీయ పార్టీగా మారిపోయిందని ఆరోపించారు. సంపూర్ణ వికాస తెలంగాణ కోసం కవిత సాగిస్తున్న ఈ ప్రయాణానికి కేటీఆర్ మద్దతు ఇవ్వడం తప్ప ఆయన చేయగలిగిందేమీ లేదని వివరించారు.

# వానకాలానికి ముందే సింగూర్ డ్యాం పనులు పూర్తి చేయాలి

## పనుల్లో రాజీ లేదు.. గడువులోపు పూర్తి కావాలి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ.

**సంగారెడ్డి, ఏప్రిల్ 13:** వానాకాలం ప్రారంభమయ్యేలోపు సింగూర్ డ్యాం మ-రమ్మత్తులు పూర్తి చేయాలని, నీటి నిల్వకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం పుల్కల్ మండలంలో సింగూర్ డ్యాం మరమ్మత్తులు, సింగూర్ కాలువల లైనింగ్ పనులను వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి,ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పనులలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి స్పష్టంగా ఆదేశించారు. బస్వాపూర్ కాలువ లైనింగ్ పనులను కూడా పరిశీలించిన మంత్రి, నీటి పారుదలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. సింగూర్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, రిజర్వాయర్ మధ్యలో ఐలాండ్ అభివృద్ధి, టూరిజం పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పుల్కల్ మండలంలోని బస్వాపూర్‌లో 31 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను మంత్రి పరిశీలించారు. సుమారు రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థ పనులను వేగవంతం చేసి, వచ్చే విద్యాసంవత్సరానికి ముందుగానే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు కలెక్టర్ పాండు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరింగ్ అధికారిని రాజమ్మ, డిఈఈ జై భీమ్, డిప్యూటీఈ ఈ నాగరాజు, టీ ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి డీఈ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజు, ఏఈ మల్లప్ప, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హస్తినాపురంలో 'నాగిరెడ్డి నేతి మిఠాయిలు'



- ముఖ్య అతిథులు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, మొద్దు లచ్చి రెడ్డి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** హస్తినాపురంలోని ఈస్ట్ సాగర్ రోడ్ లో ప్యాంటలూన్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'నాగిరెడ్డి స్వచ్ఛమైన నేతి మిఠాయిల' షాపును ఘనంగా ప్రారంభించారు. వనస్థలిపురం తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బీఎన్ రెడ్డి నగర్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, యజమాని నాగేశ్వర్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తినాపురంలో మునుపెన్నడూ లేని విధంగా స్వచ్ఛమైన నెయ్యితో స్వీట్ షాపును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కస్టమర్లకు నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తూ వ్యాపారంలో రాణించాలని నిర్వాహకులను కోరారు. నిర్వాహకుడు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. హస్తినాపురంలో తమ మొదటి బ్రాంచ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన రుచులతో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తమ వద్ద లభించే స్వీట్లు ఎక్కువగా స్వచ్ఛమైన బెల్లంతో తయారు చేస్తామని, ఎటువంటి కృత్రిమ రంగులు వాడబోమని స్పష్టం చేశారు. డయాబెటిస్ ఉన్న వారు కూడా తినేలా వీటిని రూపొందిస్తున్నట్లు చెప్పారు.


### ఎన్ఆర్ఐ ప్యాకింగ్.. ఉచిత డెలివరీ

షాపులో స్వీట్లతో పాటు నమ్కిన్స్, డ్రై ఫ్రూట్స్, పికిల్స్, చాట్, స్నాక్స్ సరసమైన ధరలకే లభిస్తాయని నాగేశ్వర్ రెడ్డి వెల్లడించారు. విదేశాలకు స్వీట్లు పంపే వారికి ఎన్ఆర్ఐ ప్యాకింగ్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్ గా కొన్ని రకాల స్వీట్లను కేజీ రూ. 499 కే అందిస్తున్నట్లు ప్రకటించారు. 9347523117 నంబరుకు వాట్సప్ ద్వారా ఆర్డర్ చేసి ఉచిత డెలివరీ సౌకర్యాన్ని పొందవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## జనగణనలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ సమాచారం కోసం

# ప్రజలను సిద్ధం చేయండి

-డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళికేరి..






**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13:** జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. ఈ నెల 18 నుండి మే 05 వ తేదీ నాటికి అన్ని మండలాల్లో ఎన్యూమరేటర్ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరినారు. అదే విధశీగా ప్రజలు అందరు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే విధంగా అందరిని కలుపుక పోయే జిల్లా ప్రణాళిక పని తయారు చేయాలని చెప్పినారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారాచేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 300 ఇళ్లకు / 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ నియామకం పూర్తి అయినందున, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారీ పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారుగా రెండు వేల మంది (15 శాతం అదనం తో కూడిన) ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే సంజయ్

**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 13:** జగిత్యాల నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఉన్న పంచాయతీ రాజ్ రహదారులను బీటి రోడ్లుగా మార్చాలని, మరి కొన్ని ముఖ్యమైన రోడ్లను హామ్ రోడ్లలో చేర్చాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కని కలిసి వినతి పత్రం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## అమాయకంగా వచ్చి.. పోలీసులకు చిక్కి..

### పోలీసులకు పట్టుబడ్డ దొంగ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13:** ఒక యువకుడు సెల్ ఫోన్ పోయిందంటూ అమాయకంగా కామారెడ్డి జిల్లా బిక్కనూర్పోలీస్ స్టేషన్‌కు రాగా, అనుమానం వచ్చి పోలీసులు విచారణ చేపట్టారు. వృద్ధురాలి మెడలో ఉన్న రెండు వరుసల పుస్తెలతాడును రోకలి బండతో తల పగులగొట్టి తానే ఎత్తుకెళ్లానని నేరాన్ని ఒప్పుకున్నాడు ఓ పాన్ షాప్ యజమాని. వివరాల్లోకి వెళితేఆదివారం రాత్రి పట్టణానికి చెందిన గజ్జె స్వామి అనే పాన్ షాప్ యజమాని తన ఫోన్ కొట్టేశారని అదే రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. ఆయన అమాయకత్వాన్ని చూసి మొదట పోలీసులు అనుమానపడకపోయినప్పటికి ఎందుకైనా మంచిదని ఒకసారి మామూలుగా అడిగి గట్టిగా ఏం జరిగిందో నిజంగా చెప్పాలని, లేకుంటే లాఠీకి పని చెప్పాల్సి వస్తుందని గట్టిగా బెదిరించాడు. దీంతో జరిగిన దొంగతనాన్ని తానే చేసినట్లు ఒప్పుకొని, హైవే పక్కన ఒక వెంచర్ లో గొయ్యి తీసి బట్టలో దాచి పెట్టానంటూ పేర్కొన్నాడు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పోలీసులు వాహనంలో అతనిని ఎక్కించుకుని అదే రాత్రి పాతిపెట్టిన స్థలానికి తీసుకెళ్లారు. అక్కడ పోలీసులు దాచిపెట్టిన బంగారాన్ని రికవరీ చేసుకున్నారు. కేవలం రెండు గంటల వ్యవధిలో భిక్కనూరు పట్టణ నడిబొడ్డున నివాసం ఉంటున్న ఉప్పరి లక్ష్మి దొంగతనం కేసును ఛేధించారు. కల్లు తాగిన మైకం మత్తులో ఈ దారుణానికి పాల్పడ్డానని, డబ్బుల కోసమే ఈ విధంగా చేశానని నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ విషయంపై విలేకరులుఎస్ఐ ఆంజనేయులును సోమవారం ఫోన్ లో వివరణ కోరగా వాస్తవమేనని ధ్రువీకరించారు.

# ఏప్రిల్ 15 నుంచి దోస్త్ తొలి విడత ప్రారంభం

**మూడు విడతల్లో సీట్ల భర్తీకి షెడ్యూల్ ఖరారు**

**జులై 1 నుంచి డిగ్రీ తరగతుల ప్రారంభం**

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026–27 కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి దోస్త్ నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈ షెడ్యూల్ ను ప్రకటించింది. ఈ నెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడత సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ. 200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 14వ తేదీన తొలి విడత సీట్ల కేటాయింపు జరుగుతుంది. సీటు పొందిన విద్యార్థులు ఆన్ లైన్ లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

**రెండో, మూడో విడత షెడ్యూల్**

రెండో విడత సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగుతుంది. మే 15 నుంచి 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీన రెండో విడత సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరుగుతుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు గడువు ఇచ్చారు. జూన్ 20వ తేదీన మూడో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడతల్లో సీట్లు పొందిన వారు కూడా ఆన్ లైన్ లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

**జులై 1 నుంచి క్లాసులు**

సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్య సంబంధిత కాలేజీల్లో హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జులై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# వేసవిలో దాహార్తిని తీర్చడమే లక్ష్యం: మల్లారెడ్డి



**ఘట్కేసర్, ఏప్రిల్ 13 (మనసులో మాట):** భానుడి భగభగలతో జనం అల్లాడిపోతున్న వేళ, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ముందుకొచ్చింది. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయాల్లో ప్రజలు బయటకు రాకూడదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట రెడ్డి, కొమ్మగోని రమాదేవి, మహిపాల్ గౌడ్, అంజనేయులు గౌడ్, సామల సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# రామన్నపేటను నియోజకవర్గంగా పునరుద్ధరించాలి

- మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం




**యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 13 (మనసులో మాట):** రామన్నపేట ను తిరిగి నియోజకవర్గంగా పునరుద్ధరించాలని మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామ పంచాయతీ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసి, పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ రామన్నపేట గతంలో పాత తాలూకా కేంద్రంగా ఉండి 1952 నుండి 2009 వరకు నియోజకవర్గంగా కొనసాగిందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గంలో విలీనం చేయబడిందన్నారు. ప్రస్తుతం రామన్నపేట యాదాద్రి భువనగిరి జిల్లాలో నకిరేకల్ నియోజకవర్గానికి చివర ప్రాంతంలో ఉండటం వలన, అభివృద్ధి పరంగా వెనుకబడినదిగా స్థానికులు పేర్కొంటున్నారని చెప్పారు. గతంలో రాష్ట్ర మంత్రివర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఈ ప్రాంతానికి ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం మండల కేంద్రంగా మాత్రమే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రానికి అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు రామన్నపేటలో ఇప్పటికే ఉన్నాయని తెలియజేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రామన్నపేటను పరిసర మండలాలతో కలిపి మళ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ టి. క్రాంతి కుమార్, వార్డు సభ్యులు యాదాసు మంగన్న, యాదాసు లక్ష్మణ్, మేకల రాములు, కూనూరు లక్ష్మమ్మ, భూడిద నర్మద, నీల రజిత, మేకల జలేందర్, కట్ట అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పసుమాముల మత్స్య సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**నూతన అధ్యక్షుడిగా జోర్క నరహరి**

**నియామక పత్రాలు అందజేసిన ఎన్నికల అధికారి రజిత**



**రంగారెడ్డి, ఏప్రిల్ 13 (మనసులో మాట):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పసుమాముల మత్స్య సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. స్థానిక సంఘం భవనంలో జిల్లా కోపరేటివ్ సహాయ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి ఎన్ రజిత పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగింది. సొసైటీ సభ్యులందరి ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికైన సభ్యులకు రజిత నియామక పత్రాలను అందజేశారు.

**నూతన కార్యవర్గం ఇదే**

సంఘం అధ్యక్షుడిగా జోర్క నరహరి, ప్రధాన కార్యదర్శిగా తలారి రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా జోర్క రమేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జోర్క వెంకటరమణ, జోర్క సాయిరాం, తలారి నిఖిల్, తలారి రాములు, పిట్టల యాదగిరి, సన్నీలా మహేష్ బాధ్యతలు చేపట్టారు. తమ ఎన్నికకు సహకరించిన సొసైటీ సభ్యులందరికీ నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

**రాయణి చెరువును కాపాడాలి**

ఈ సందర్భంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ సభ్యులు వివరించారు. గత 15 ఏండ్లుగా రాయణి చెరువులోకి మురుగు నీరు చేరుతుండటంతో చేపలు చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్నాయని ఆవేదన చెందారు. చెరువులోకి మురుగు నీరు రాకుండా ట్రంకు లైను ఏర్పాటు చేయాలని, కేవలం వర్షపు నీరు మాత్రమే వచ్చేలా చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు దుస్స వెంకటేష్ ముదిరాజ్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల పక్షపాతి సీపీఐకి అండగా నిలవండి

**ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి పిలుపు**

**రంగారెడ్డి, ఏప్రిల్ 13 (మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు విరాళాలిచ్చి ఆదుకోవాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి కోరారు. 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల కుత్బుల్లాపూర్ శాఖ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సామూహిక విరాళాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో పీడిత ప్రజల తరపున నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడే పార్టీని ప్రజలే తమకు తోచిన సహాయం చేసి కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఎర్రజెండా అండతో ఉద్యమాలు**

విరాళాల సేకరణకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని నాయకులు తెలిపారు. రాబోయే కాలం ఎర్రజెండా రాజ్యమని, కార్మికులు, కర్షకుల పక్షాన, పీడిత ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, శాఖ కార్యదర్శి పొన్నాల యాదగిరి, లావణ్య, ఇసాక్, శ్రీకాంత్, బిక్షం నాయక్, వినోద్ నాయక్, శ్రీను, రమేష్, రమాదేవి, శిల్ప, సంతోష, శంకర్, మండల కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

